నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
5 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



ఇప్పటి వరకు ఒక ఎత్తు ..రానున్న రెండు మాసాలు మరో ఎత్తు ..అంటూ ఎమ్మెల్యేలకు హిద్భోద చేసిన వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అనుకున్నదే తడవుగా కొత్త అస్త్రాన్ని రంగంలోకి తెచ్చేందుకు కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం అందుతోంది.ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో ప్రధానమైన పథకం ఫెన్షన్. ఇప్పటి వరకు కుటుంబంలో ఒక పెన్షనే ఇస్తున్న తరుణంలో మరో పెన్షన్ ఇవ్వడానికి సిఎం జగన్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల నేపథ్యంలో వైసిపిని కార్నర్ చేయాలని ప్రతిపక్షాలు ఏకతాటిపై రావాలనా భావిస్తున్న తరుణంలో వైసిపి ప్రభుత్వానికి కుటుంబంలో రెండవ పెన్షన్ పథకం పాసుపతాస్త్రంగా ఉపకరిస్తుందన్న భావన వ్యక్తమవుతోంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

# పండుటాకులకు సరికొత్త తాయిలం



- ఎన్నికల వేళ వృద్ధులకు సరికొత్త తాయిలం
- కుటుంబంలో రెండవ పెన్షన్ శ్రీకారం..!
- అర్హుల జాబితా కోసం కసరత్తు
- ఇప్పటి వరకు కుటుంబానికి ఒకే పెన్షన్
- పండుటాకులకు మరింత భరోసా
- వృద్ధ దంపతులకు మరో ఆసరా అంటోన్న విశ్లేషకులు

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగా నైనా గెలవాలన్న లక్ష్యంతో ప్రధాన పార్టీలు అస్త్ర శస్త్రాలను సిద్దం చేసుకుంటున్న తరుణంలో ముఖ్యమంత్రి విసురుతోన్న రెండవ భాణం ప్రతిపక్షాలకు మింగుడు పడటంలేదు. ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు అనేక వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తున్న నేపథ్యంలో వైసిపి ఎత్తుగడతో ప్రతిపక్షాలు విలవిలలాడుతున్నాయి. ఇదిలావుండగా, పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యూత్‌ను గాడిలో పెడుతుండగా, పార్టీ నేతలు,మాజీ ఎమ్మెల్యేలు ఆందోళన పథంలో ఉన్నారు. అధికార పార్టీ వ్యూహాలకు ప్రతివ్యూహాలు లేక పోవడంతో అధికార పార్టీ క్షేత్ర స్థాయిలో దూసుకుపోతోంది. ఇదిలావుండగా, గత కొన్ని లోజులుగా అభ్యర్థులు ఎంపిక విషయంలో వైసిపి అధినేత బిజీ ఉండటం, టిక్కెట్లు రాని వారు పార్టీ కి గుడ్‌బై చెప్పడంలో వైసిపి మళ్ళీ దిద్దుబాటు చర్యలు తీసుకుకుంటున్నట్లుగా తెలుస్తోంది.అయితే గత కొంత ప్రతిపక్షాలు డిఫెన్సులో ఉండటంతో పాలక పార్టీ ప్రజల్లో తగ్గిన చరిస్మాను మళ్ళీ తెచ్చుకోవడానికి అనేక విధాలు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా కుటుంబంలో మరో పెన్షన్ ఇవ్వాలన్న నిర్ణయంలో భాగంగా కొత్త పథకంకు శ్రీకారం చుడుతున్నట్లు సమాచారం అందుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే సుమారు 60 లక్షల మంది వృద్దులకు వృద్దాప్య పెన్షన్ అందజేస్తున్న వైసిపి ప్రభుత్వం కుటుంబంలో మరో ఫెన్షన్ ఇవ్వాలని భావిస్తున్న నేపథ్యంలో సుమారు మరో 60 లక్షల మంది జగన్ సైన్యం పుట్టుకొచ్చే అవకాశాలు మిగతా 3వ పేజీలో



విద్యారంగంలో వస్తున్న సమూల మార్పుల వల్ల ముక్కుపచ్చలారని బాల్యాన్ని ఛిదిమేస్తున్నారు. ర్యాంకుల కోసం పరిగెడుతున్న తల్లిదండ్రులు, ద్యాసంస్థలు విద్యార్థుల స్వేచ్ఛను హరించి వేశాయి. నెల రోజుల్లో పరీక్షల సీజన్ ప్రారంభం. ఎలిమెంటరీ దశలోనే రోజుకి 10 గంటల నుంచి 15 గంటల వరకు విద్యార్థులు నిర్బంధపు విద్యకు గురవుతున్నారు. క్రీడలకు, క్రీడామైదానాలకు దూరమై మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

నరసరావుపేట మేజర్ న్యూస్

# ర్యాంకుల మోజులో బాల్యం బలి



దేశవ్యాప్తంగా సి.బి.ఎస్.ఇ. సిలబస్ అమలవుతుంది. ఒకటి, రెండవ తరగతి చదివే విద్యార్థులకు హెూంవర్కు ఇవ్వరాదని ఎన్.సి.ఇ.ఆర్.టి ఆదేశాలు జారీ చేసింది. 3వ తరగతి వరకు కేవలం 3 సబ్జెక్టులు మాత్రమే బోధించాలని సూచించింది. అందుకు విరుద్దంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్.కె.జి నుంచే పిల్లల మిగతా 3వ పేజీలో

నెల రోజుల్లో పరీక్షల సీజన్ ప్రారంభం
- ఒత్తిడిలో విద్యార్థులు
- 10నుంచి 15గంటల పాటు నిర్బంధపు విద్య
- ఇప్పటికే అని స్కూల్స్ లలో సీబీఎస్ఇ సిలబస్ అమలు
- కొత్తగా 6సంవత్సరాల లోపు విద్యార్థులకోసం పుట్టుకోస్తున్న పాఠశాలలు

## "కన్నా"ను కలిసిన నియోజకవర్గ యానిమేటర్లు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణని గురువారం నియోజకవర్గ యానిమేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని యానిమేటర్లు ప్రభు త్వం లో జరుగుతున్న అన్యాయాన్ని వివరించి, వాళ్ళని తెలుగుదేశం అనే ముద్ర వేసి తొలగించారని, వారిపై అక్రమ కేసులు బనయించారని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి భీమి నేని వందనా దేవి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ల సాంబయ్య పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం ఎప్పుడు దళితులను మోసం చేస్తూనే వచ్చిందని, పలు కార్పొరేషన్ కు చెం దిన డబ్బులను కూడా దోచుకుందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం -జనసేన కూటమి ప్రభుత్వం రాగానే వాళ్ల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## వాసవి క్లబ్స్ అడిషనల్ వైస్- గవర్నర్ గా "ఆత్మకూరి"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్- 204ఏ అడిషనల్ వైస్- గవర్నర్ గా పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఆత్మకూరి వెంకట హరే రామ చెంచయ్యను నియమించారు. గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం సత్తెనపల్లి పట్టణంలో ఆత్మకూరి హరే రామ చెంచయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. 2024 సంవత్సరానికి గాను ఆయన అడిషినల్ వైస్- గవర్నర్ గా పనిచేయనున్నారు. ఈ సందర్భంగా ఆదుకూరి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెంచయ్యను పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. కట్టమూరు అప్పారావు, సూరె వెంకట కోటిలింగం, కోట నాగ వరలక్ష్మి, కోటా వెంకట బసవయ్య, తవ్వా నాగమల్లేశ్వరరావు, తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం



కారంపూడి, మేజర్ న్యూస్
బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజల లో చైతన్యం నింపి టీడీపీ జన సేన కూటమి విజయానికి కృషి చేయాలని టీడీపీ జనసేణ నాయకులు కోరారు.మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూల కంటి బ్రహ్మానందరెడ్డి గారి నాయకత్వములో గురువారం కారంపూడి మండల టీడీపీ కార్యాలయంలో జరిగిన బూత్ కమిటీ కన్వీనర్ ల సమా వేశం లో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ మహిళలకు,రైతులకు,యువత కు,బీసీ లకు అండగా నిలిచే లా టీడీపీ,జన సేన మేనిఫెస్టో లో ఉన్న పథకాలను ప్రజలకు వివరి ంచి వారి లో చైతన్యం నింపి రానున్న ఎన్నికలలో విజయం సాధించే వరకూ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ జన సేన కూటమి విజయం తథ్యం అని అన్నారు.జన సేన మండల అధ్యక్షులు కేశనపల్లి కృష్ణబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు లేవు అభివృద్ధి లేదు అని అన్నారు.ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా అమలు చేయని చేతగాని ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మం డల టీడీపీ అధ్యక్షులు చప్పిడి రాము,పట్టణ అధ్యక్షులు కటకలా బాల కృష్ణ, తండా మస్తాన్ జాని,మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల రత్తయ్య,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తోట నరసిం హారావు,క్లస్టర్ ఇంఛార్జిలు చిరుమామీళ్ళ శ్రీను, కోదటి ప్రభాకర్,తండా జాని బాషా, బొల్నేది మల్లిఖార్జున,కర్నాటి మహేష్,కొండపల్లి రవిజన సేన నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపుతో అవ్వాతాతలకు అసలైన పండుగ



పెదకూరపాడు, మేజర్ న్యూస్
అవ్వతాతలకు అండగా నిలబడిన సీఎం జగన్ పెన్షన్లు రూ.3 వేలకు పెంచారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. దాంతో అవ్వతాతలకు అసలైన పండుగ వచ్చిందన్నారు. రూ.3 వేలకు పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకను పెదకూరపాడులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు లబ్దిదారులకు అందజేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా పెంచిన పెన్షన్ ను అందజేశారు. సీఎం జగన్ గారు పెన్షన్ ను రూ.3 వేలకు పెంచారని తెలియజేశారు. వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల గుండెల్లో దేవుడిగా మారారన్నారు. సంక్షేమ పథకాలు ఆపకుండా ఇవ్వడంలో దేశంలోనే జగన్ నెంబర్ వన్ గా నిలిచారన్నారు. గత ఎన్నికల సమయంలో తాను పర్యటించినప్పుడు పెన్షన్ రావడం లేదని చాలామంది బాధపడ్డారన్నారు. నాలుగున్నరేళ్లలో అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. పెదకూరపాడు పరిధిలో 2019లో కేవలం 1253 మందికి రూ.12.53 లక్షల పెన్షన్ అందేదని.. కానీ ఇప్పుడు 1967 మందికి ప్రతి నెలా రూ.48.63 లక్షలు పెన్షన్ రూపంలో అందుతున్నాయన్నారు. పెదకూరపాడు మండల పరిధిలో 5795 మందికి రూ.57.95 లక్షలు పెన్షన్ అందితే.. 2024 జనవరికి 7962 మందికి రూ.2.21 కోట్లు పెన్షన్ రూపంలో అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో తాను ఎప్పుడూ ముందుంటానన్నారు. పెదకూరపాడులో రూ. 9 కోట్లతో ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గారి ఇంటి ముందు రోడ్డు కూడా తాను వేసిందేనన్నారు. అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు, అమరావతి - తుళ్లూరు డబుల్ లేన్ రోడ్డు, పెదమద్దూరు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం వంటి ఎన్నో పనులు తాను చేశానన్నారు. దత్తత తీసుకున్న కన్నెగండ్ల గ్రామాన్ని మాజీ ఎమ్మెల్యే మరచిపోతే.. తాను ఆ గ్రామానికి రోడ్డు వేశానన్నారు. కాశిపాడు, పాటిబండ్ల, సిరిపురం గ్రామాలకు రోడ్లు వేయించానన్నారు. తాను చేసిన దాంట్లో టీడీపీ ప్రభుత్వం కనీసం పది శాతమైనా చేసిందా అని ప్రశ్నించారు. మంచి చేసిన వారిని గుర్తించి ప్రజలు వారికి అండగా నిలబడాలన్నారు. నాలుగున్నరేళ్లలో తాను చేసిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు, సీఎం వైఎస్ జగన్ కి ప్రజలు అండగా ఉంటారన్నారు.



# పల్నాడు జిల్లా అభివృద్ధికి బాటలు

- ఈనెల 10వ తేదీన నకరికల్లు మండలం, గుండ్లపల్లి వద్ద ఇండో- ఇజ్రాయెల్ ప్రాజెక్టుకు గ్రాండ్‌గా శంకుస్థాపనలు
- రూ.10.61కోట్లతో, 25.57 ఎకరాల్లో నిర్మాణానికి శంకుస్థాపన
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో అత్యాధునిక సదుపాయాలతో రైతుల కోసం ప్రాజెక్టు ఏర్పాటు

నరసరావుపేట,మేజర్‌న్యూస్
నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదే వరాయలు చొరవతో పల్నాడులో అభివృద్ధి పరుగులు పెడుతోంది. రైతులకు ఎంతో మేలు కలిగించే పెద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ముహూర్తం ఖరారయ్యింది. వ్యవసాయమే ప్రధాన ఆధారితమైన పల్నాడులో అన్నదాతల కు మంచి రోజులు వచ్చాయి. సాగులో అతితక్కువ నీటి వాడకంతో, రసాయనాలు తక్కువగా వాడి అధిక దిగుబడులు ఎలా పొందవచ్చు, నూతన వంగడాలను ఎలా తయారు చేసుకోవచ్చు అనే విధానాలను... రైతులకు నేర్పించే .. ఇండో-ఇజ్రా యేల్ ప్రాజెక్టు నిర్మాణ శంకుస్థాపన ఈ నెల 10వతేదీన సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం, గుండ్లపల్లి వద్ద 25.5 7ఎకరాల్లో.. రూ..10.61కోట్లతో ఈ నిర్మాణం జరగనుంది. అత్యాధునిక లేబరేట రీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో ల్యాబ్‌లు ఈ ప్రాజెక్టు ద్వారా ఏర్పటవుతాయి. ప్రాజెక్టు ద్వారా మిరప, కూరగాయలు( టమోట, చెర్రి టమోటా, దోసకాయ, వంకా య, క్యాప్సికమ్, ఇతరా కూరగా యలు) సాగు చేసే విధానాలు రైతుల కు అందుతాయి. ఈ ప్రాజెక్టులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో కూడిన నిర్మాణంలో.. నర్సరీలు పెంపకం కోసం ఫ్యాన్‌లు, ప్యాడ్ వ్యవస్థతో కూడిన గ్రీన్‌హౌస్, హై టన్నెల్‌లు, వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు, ఫ్రీ కూలింగ్ ఛాంబర్‌లు, సహజ వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు నిర్మాణంచేస్తారు. గతంలో కుప్పంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగగా ఇప్పుడు రెండవదిగా పల్నాడులో ఈ ప్రాజెక్టు ఏర్పాటవుతుంది.పల్నాడులో జరిగే రైతాంగానికి చెందిన.. ఈ శంకు స్థాపన మహోత్సవానికి పల్నాడు ప్రాంత రైతులు తరలి రావాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు.

# జయహో బీసీ కార్యక్రమానికి తరలిన వెళ్లిన నేతలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగుతున్న జయహో బీసీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బీసీ నాయకులు సత్తెనపల్లి పట్టణం "కన్నా" కార్యాలయం వద్ద నుండి వాహనాలలో బయలుదేరి వెళ్లి జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువత అధ్యక్షులు చిన్న బోయిన రాఘవ యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తోరటి వెంకట్రావు, నాయకులు వెంకటస్వామి, సత్తెనపల్లి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు తుమ్మల ఏడుకొండలు, రాజుపాలెం బీసీ సెల్ అధ్యక్షులు నల్లగొర్ల నరసింహారావు, పట్టణ బీసీసీ ఉపాధ్యక్షులు అనిల్, ఆరేపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.



# మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేటి నుండి సమ్మె



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్
జనవరి 4 ం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలో ఇంజనీరింగ్ కార్మికులు రేపటి నుంచి విధులు నిలిపివేసి సమ్మెలో పాల్గొంటున్నామని తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్ ఎ వెంకటేశ్వరరావు కి సమస్యలతో కూడిన సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నైపుణ్యాన్ని బట్టి పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఆప్కాసం రద్దు చేయాలని 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటిస్ అందజేసిన వారిలో రాజు, షేక్ సుభాని ,రమేష్ , కొక్కెర శ్రీను, ఎస్కే హుస్సేన్ , తిరుపతిరావు,సురేష్ , వెంకయ్య , రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 27వ వార్డులో కల్వర్టు. సీసి డ్రెయిన్లకు స్థాపన

## మల్లెల రాజేష్ నాయుడు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలో 27వ వార్డు విందు రెస్టారెంట్ పక్క వీధిలో 13.27 లక్షల రూపాయల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో కల్వర్టు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కౌన్సిలర్ అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, చెంబేటి భారతి, యూసుఫ్ కో ఆప్షన్ సభ్యులు బక్షు మేస్త్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, పంగులూరి వెంగళ రాయుడుబి సాపా సైదా వలి, ఈశ్వర్, రంగారావు , సత్యం, శివరామకృష్ణ , సతీష్ , రంగయ్య కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంకుల మోజులో బాల్యం బలి ..!

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యానికి మించి హోంవర్క్ ఇస్తున్నారు. ఒకటి నుంచి మూడు వరకు అదనంగా మరో 5 సబ్జక్టులను కూడా విద్యార్థులకు బోధిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా వివిధ అంశాలపై వ్యాసరచన పోటీ ఇమేజ్ లు, ర్యాలీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం వంటి తదితర అంశాలతో కొంత బోధనకు ఆటంకం కలుగుతుండగా, మరోవైపు ప్రైవేట్ పాఠశాలల్లో క్రమశిక్షణ పేరుతో ఇచ్చిన హోంవర్క్ చేయలేదని, తెలుగులో మాట్లాడుతున్నారని, బెల్టు పెట్టుకోలేదని, బూట్లు ధరించలేదని, టై లేదనే కారణాలతో పిల్లల్ని దండిస్తున్నారు, తీవ్రంగా దూషిస్తున్నారు. ప్రాథమిక విద్యకు సంబంధించి ఏ రెండు ప్రైవేట్ పాఠశాలల్లో ఒకే రకమైన సిలబస్‌ని అమలు చేయడం లేదు. అధిక పుస్తకాల బరువుతో పిల్లలకు వెన్నునొప్పి, మెడనొప్పులొస్తున్నాయి. కార్పొరేట్ పాఠశాలల్లో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో తరగతి గదుల్లో ఏమి జరుగుతుందోనని సి.సి. కెమెరాల ద్వారా ఆయా యాజమాన్యాలు క్షుణ్ణంగా పరిశీలి స్తున్నారే గానీ, క్రమశిక్షణ పేరుతో పిల్లల్ని తీవ్రంగా దండించడం వల్ల వారి మనసులో ఎటువంటి మార్పులొస్తున్నాయోనని ఎవరూ గమనించడం లేదు. గతంలో సర్వశిక్షా అభియాన్ వారు విద్యా విషయక కేలండర్స్‌ని పాఠశాలలకు జూన్‌లోనే పంపిణీ చేసేవారు. ఉపాధ్యాయులకు శిక్షణని వేసవి సెలవులలో ఇచ్చేవారు. చైల్డ్ లైన్ ఇండియా ఫౌండేషన్ నివేదిక ప్రకారం 2015 ఏప్రిల్ నుంచి 2018 మార్చి వరకు 1098 టోల్ ఫ్రీ నెంబరుకు దేశవ్యాప్తంగా 3.4 కోట్ల ఫోన్ కాల్స్ వచ్చాయి. అయితే వాటిలో 1.36 కోట్ల వరకు నిశ్శబ్ద ఫోన్‌కాల్స్ వున్నా యి. పిల్లలు ఫోన్‌చేసి కొద్ది నిమిషాలు ఏమీ మాట్లాడకుండా మౌనంగా వుంటు న్నారని ఫౌండేషన్ నివేదిక స్పష్టంచేస్తుంది. ఆశ్చర్యకర విషయమేమిటంటే ఇందులో 66,000 ఫోన్‌కాల్స్ మధ్య, ఉన్నత తరగతి కుటుంబాల పిల్లల నుంచి వచ్చినవేనని ఫౌండేషన్ వెల్లడించింది. ఆ కుటుంబాల పిల్లలు తన తల్లి దండ్రులు వారి వారి వ్యక్తిగత వ్యవహారాలలో బిజీగా వుండటం వలన తమను సరిగ్గా పట్టించుకొనడం లేదని, తమకు గైడెన్స్ కావాలని చెప్తున్నారు. 2017 -18 సంవత్సరానికి 53 లక్షల నిశ్శబ్ద ఫోన్‌కాల్స్ వున్నాయని ఫౌండేషన్ వెల్లడించింది. మరొక వైపు తీవ్రమైన ఒత్తిడితో 14 నుంచి 17 సంవత్సరాల మధ్య వయస్సులో వున్న పిల్లలు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కేంద్రం ఈ ఏడాది జనవరిలో లోక్‌సభలో వెల్లడించింది. 2007-16 మధ్య కా లంలో 75,000 మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా వివిధ కారణాల వలన ఆత్మ హత్యలకు పాల్పడ్డారని వివిధ నివేదికలు చెప్తున్నాయి. నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే ప్రకారం గతంతో పోల్చుకుంటే యేటా ఆత్మహత్యల శాతం పెరుగు తోంది. 2014 నుంచి 2017 వరకు 26000 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకొన్నారు. ప్రతి 55 నిమిషా లకు ఒక విద్యార్థి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని నివేదికలు చెపుతున్నాయి. ఇంజనీరింగ్, మెడిసనే గాకుండా ఇతరత్రా కోర్సులలో విద్యనభ్యసించిన వారికి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించాల్సి ఉన్నది.

# కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా

- మాది కమ్యూనిస్టు కుటుంబమే..
- మా తాత మల్లెల బుచ్చయ్య కార్మికుల పక్షాన పోరాడారు
- మల్లెల రాజేష్ నాయుడు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్** మునిసిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సమయంలో కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వం పెంచిన పెన్షన్ల అందజేత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్లే క్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మున్సిపల్ కార్మికుల ధర్నా వద్దకు చేరుకున్నారు. సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, సీపీఐ నాయకులు, కార్మికుల సంఘ నాయకులను అడిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, స్థానికంగా మున్సిపల్ కార్మికులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తనది కమ్యూనిస్టు కుటుంబమేనని, తన తాత మల్లెల బుచ్చయ్య మున్సిపల్ కార్మికుల పక్షాన నిలబడ్డారని, వారి సమస్యల కోసం పోరాడారని గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కౌన్సిలర్లు ఉన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోమరగిరి చెంచయ్య,కార్యదర్శి యోగయ్య, సీఐటీయూ నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు నాయుడు శివకుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవుల పోతురాజు, పెద్ద నాగేశ్వరరావు, పి అక్కులయ్య, జయరామ్, బాలస్వామి, సురేష్, అంజయ్య, వై నారాయణ, మార్తమ్మ, లక్ష్మి, అంకమ్మ,తిరుపతయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెన్షన్ కానుక పంపిణీలో పాల్గొన్న మల్లెల రాజేష్ నాయుడు



**నాదెండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నాదెండ్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వైయస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా పెంచిన 3 వేల రూపాయల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. సమాజంలోని పేద, బలహీన వర్గాలు ముఖ్యంగా వృద్ధులు, వికలాంగుల కష్టాలను తీర్చాలని ముఖ్యమంత్రి జగన్ సంకల్పించి ముందుకు సాగుతున్నా రన్నారు. నాదెండ్ల మండలంలో 9800 మందికి 2 కోట్ల 44 లక్షలు ప్రతినెల పింఛన్ల కింద ఇవ్వడం జరుగుతోం దన్నారు. మండలంలో కొత్తగా 170 పెన్షన్లు మంజూ రయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, జే సీ ఎస్ మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, నాదెండ్ల, గణపవరం సొసైటీల ప్రెసిడెంట్లు వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, యార్డు మాజీ వైస్ ఛైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కాట్రగడ్డ రామకృష్ణ, జెట్టి బొల్లయ్య, సీతారామిరెడ్డి, లూర్దురెడ్డి, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, చేరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీటీసీలు గేరా సుహాసిని, యామర్తి సునీత, గద్దె ఆంజనేయులు, షేక్ మూసా, పర్వతనేని బ్రహ్మయ్య , రాజేష్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుటాకులకు సరికొత్త తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా కన్పిస్తున్నాయి. రెండవ ఫెన్షన్ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్‌కు ముందు ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఫిబ్రవరి 6 నుంచి ఎన్నికల కోడ్ అమలు కానున్న నేపథ్యంలో దానికంటేముందుగానే వైసిపి ప్రకటించాలన్న నిర్ణయంలో ఉన్నట్లు తెలుస్తోంది. 2024 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుంచిఇవ్వాలని భావించినప్పటికీ కొన్ని కారణాలతో వాయిదా పడినట్లు తెలుస్తోంది. అయితే భవిష్యత్తు పరిణామాలను పరిగణలోకి తీసుకున్న వైసిపి ప్రభుత్వం ఈ మేరకు వాలంటీర్ల ద్వార కసరత్తు మొదలు పెట్టాలని సూత్రప్రాయంగా మొదలు పెట్టారని తెలుస్తోంది. ప్రతి కుటుంబానిక ఏదో ఒక మేలు జరగాలన్న భావనతో అన్నీ వర్గాలకు సమాన ప్రాతిపధిక సంక్షేమ పథకాలను అందిస్తుంది. ఇందులో ముఖ్యమైన పథకం ఏదైనా ఉందంటే వృద్దులకు సంబంధించినదే. ఇప్పటి వరకు కుటుంబంలో వృద్దాప్య వచ్చిన తరువాత వారి ఆలనా పాలన చూసేందుకు ఎవరు ముందుకు రాని నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తున్న ఫెన్షన్ ఆసరాగా మారింది. అదే విధంగా నెల కాగానే 1వ తేదీన వాలంటీర్లు ఇంటికే వచ్చి అందిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రికి వైసిపి ప్రభుత్వానికి మంచి మైలేజి వచ్చింది. ఏ వృద్దురాలిని పలకరించినా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పై ఆప్యాయత కురిపిస్తున్నారు. దీనికి తోడు ఇంట్లో ఉన్న మరొకరి కూడా ఫెన్షన్ అందజేయడమంటే వృద్దులు ముఖ్యమంత్రిని దేవునిగా కొలిచే అవకాశం ఉంది. అంటే మరో సారి అధికారం రావడానికి వైసిపి అధినేత జగన్ వ్యూహాత్మకంగా అస్త్రాలను సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే వైసిపి ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు వైసిపికి తిరుగులేని ఆధిపత్యాన్ని ఇవ్వనున్నట్లు భావిస్తున్న తరుణంలో జగన్ మరో ఎన్నికల పాసుపతాస్త్రాన్ని సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో 2,67,544 మందికి వివిధ ఫెన్షన్లు అందజేస్తున్న తరుణంలో రూ.7.43 కోట్లు ఖర్చు చేస్తున్నారు. కాగా గతంలో రూ.2 వేలుగా ఉన్న ఫెన్షన్‌ను పెంచుకుంటూ పోతూ రూ.3 వేలుగా చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు. కాగా గతంలో రూ.2 వేలుగా ఉన్న ఫెన్షన్‌ను పెంచుకుంటూ పోతూ రూ.3 వేలుగా చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు. ప్రస్తుతం జనవరి నుంచి రూ.2750 ఫెన్షన్ ఇస్తున్నారు. ముఖ్యంగా మహిళల ఓటర్లనే టార్గెట్ చేసుకున్న వైసిపి అన్నీ పథకాలు వారి పేరుపైనే ఇస్తున్న తరుణంలో జగన్ పేరును ఎవరు మర్చిపోకుండా జగనన్న సురక్ష పేరుతో ప్రతి గ్రామంలో సభలు పెట్టి వారి సమస్యలను

**పండుటాకులకు మరింత భరోసా:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు అనేక కుటుంబాలకు భరోసా ఇస్తున్న తరుణంలో కుటుంబంలో మరో వృద్దాప్య ఫెన్షన్ ఇవ్వాలన్న నిర్ణయం గొప్పదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే వృద్దులకు, వితంతంతులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందజేస్తున్న ముఖ్యమంత్రి కుటుంబంలో వృద్ద దంపతులకు మరో ఫెన్షన్ అందజేయడం ద్వార వారికి ఆర్థి భరోసా కల్పిస్తున్నారు. వృద్దాప్యలో కుటుంబంలోని భార్య భర్తలు ఎవరి మీద ఆధార పడకుండా ఉండేందుకు జగన్ ఇవ్వాలని భావిస్తున్న రెండవ పెన్షన్ వృద్దులకు మనో ధైర్యాన్ని ఇస్తుందంటున్నారు.

**ప్రత్యర్థులను పోరు కట్టడికి జగన్ వ్యూహం:**

2024 ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలకు చెక్ పెట్టాలన్న వ్యూహంలో బాగంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇప్పటి వరకు ఎవరి మదిలోని అస్త్రాన్ని బయటకు తీస్తున్నారు. ఎన్నికల ఏడాది అయినా 2024 జనవరి నుంచి ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో జగన్ ఆలోచనకు ప్రతిపక్షాలు ఖంగు తిన్నాయి. ఇప్పటికే అనేక సంక్షేమ పతకాలతో ప్రతిపక్షాలను డిఫెన్సులో పడవేసిన ముఖ్యమంత్రి రానున్న రోజులల్లో మరెన్ని కొత్త పథకాలకు శ్రీకారం చుడతారోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**జగన్ వ్యూహంతో అష్ట దిగ్బంధనంలో టిడిపి:**

2024 సార్వత్రిక ఎన్నికలు ఆరుమాసాలు ఉండ గానే జగన్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు జరుగతోన్న పరిణామాలను బట్టి అర్ధమవుతోంది. యుద్దం జరగాలంటే క్షేత్ర స్థాయిలో అనుకూల పరిస్థితలను కల్పించుకోవాలి. పరిస్థితులకు అనుగు ణంగా వ్యూహాత్మక అడుగులు వేసి వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవాలి. ప్రత్యర్ధులను తీసుకెళ్ళి నైతిక స్థైర్యాన్ని దెబ్బకొట్టడమేకాకుండా ప్రతిపక్షాలను అష్ట దిగ్బంధనం చేస్తే విజయం వరిస్తుందన్న సూక్తితో యుద్ధ రచనలు చేస్తున్నట్లుగా కన్పిస్తుంది.

## వివాహ వేడుకలో మల్లెల రాజేష్ నాయుడు



నాదెండ్ల, మేజర్ న్యూస్

మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన గండె శ్రీనివాసరావు కుమారుడు గండె నవీన్, యామిని వివాహం బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకలలో నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పి చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షులు గుత్తా వేమలయ్య, నాయకులు కాసా రామ శ్రీను, కోట నాగపూర్ణ చంద్ర రావు, 1వ వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ గాలి బుచ్చయ్య, ఆముదాలపల్లి అంజి, అనిశెట్టి కోటేశ్వరరావు, తులం వెంకయ్య, తులం శివప్రసాద్, గాలి శ్రీను, కంబాల కోటయ్య, జింటకుర్తి వెంకయ్య, షేక్ రహంతుల్లా, గువ్వల వెంకటేశ్వర్లు, అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీ లక్ష్మణరావు




చిలకలూరిపేట, మేజర్ న్యూస్

చిలకలూరిపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలోలి చదువుతున్న పదవ తరగతి చదువుతున్న రెండు వేల మందివిద్యార్థులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ఆధ్వర్యంలో మోడల్ పేపర్స్ 20 24 పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం చిలకలూరిపేట లోని పెన్షనర్స్ హోమ్ నందు సుమారుగా 200 మందికి ఉచితంగా మోడల్ పేపర్2024పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రభుత్వ ఉపాధ్యాయులు, , పోతవరం సర్పంచ్ భాషా మేస్త్రి , గొంటు శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మానుకొండ శేషిరెడ్డి , జిలాని,బుజ్జి ,బాజీ, సద్దాం ,ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కి పూర్వ వైభవం



పెదకూరపాడు మేజర్ న్యూస్:

అమరావతి మండలంలోని దిడుగు గ్రామంలో పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో యూత్ జో డో బూత్ జో డో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ యువకులకు రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ రావలసిన ఆవశ్యకతను రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ద్వారా దేశంలోని బలహీన వర్గాల గొంతుకై ఆయా వర్గాల అభ్యున్నతికి పా టు పడతారని అన్నారు నేడు వైయస్ షర్మిల రాకతో పార్టీ బలోపేతం అవుతుందని నేటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురయ్యారని ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పర ఉదయ్ శంకర్ కత్తుల గణేష్ శివాజీ వెంకట్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ళ నరకయాతన-వైకల్యాన్ని ఎదిరించేందుకు అభ్యర్థన

- చలించి, స్పందించిన అంబటి రాంబాబు
- తిరుపతి "రుయా" ఆసుపత్రిలో వైద్యానికి హామీ
- వీడియో కాల్ లో బాధితుణ్ణి చూపించి వైద్యునితో మాట్లాడిన మంత్రి అంబటి.
- ఆపరేషన్ కు ఏర్పాట్లు..
- "నూరుల్లా " మోములో సంతోషాల వెలుగులు





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

పాతికేళ్ల నరకయాతనకు కాస్త ఉపశమనం దొరకనుంది. చిమ్మ చీకటిలో చిరు దివ్వెలా మంత్రి అంబటి సాయం ఆ కుటుంబంలో వెలుగులు నింపనుంది. వివరాలు పరిశీలిస్తే ... సత్తెనపల్లి పట్టణంలో 23 వ వార్డ్ కు చెందిన మాబు సుభాని, షేక్ ఆషాలు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఇంట పుట్టిన మొదటి సంతానాన్ని, కోటి ఆశల కాంతి దీపంలా భావించారు. మగ పిల్లవాణ్ణి కన్నానన్న సంతోషం ఆ తల్లిదండ్రులకు కొద్దిసేపు కూడా నిలవలేదు. పుట్టుకతోనే వైకల్యం ( సెరిబ్రల్ పాల్సీ- మస్తిష్క పక్షవాతం) తో జన్మించడంతో వారు తల్లడిల్లిపోయారు. వైద్యం కూడా అందించలేని స్తితిలో కుమిలిపోవటమే మార్గం అయింది. ఏళ్లు గడుస్తున్నా..ప్రభుత్వ వైద్యశాలలో ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేకపోవడం వతో బిడ్డ నడవలేని స్తితిని చూసి ప్రతిరోజు దేవుని వేడుకుంటూనే ఉన్నారు. కన్న బిడ్డ అక్కరకు వస్తాడనుకుంటే పాతికేళ్లుగా ఇలా రెక్కలు లేని పక్షిలా నిత్యం తడబడుతూనే ఉండేవాడు. మెదడుకుసోకిన పక్షవాతంతో కాళ్లు చేతులు వంకర్లు పోయి నోటి మాట కూడా సవ్యంగా రాని పరిస్థితిల్లో రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అనుకోకుండా కుటుంబాన్ని సందర్శించారు. తల్లిదండ్రులు పిల్లవాడిని చూపించి ఏళ్ల తరబడి ఇలా నరకాయాతన అనుభవిస్తున్నాడ య్యా. మార్గం చూపించి పుణ్యం కట్టుకొండయ్యా అంటూ వేడుకున్నారు. నూరుల్లాను చూసి చెలించి, స్పందించిన అంబటి తక్షణం తిరుపతి రుయా వైద్యశాలలో కీలక వైద్యునికి వీడియో కాల్ చేసి బాధితుణ్ణి చూయించి ప్రత్యేక కేసుగా పరిగణించి ఈ బిడ్డకు వైద్యం చేయాలని కోరారు. సాధ్యమైన మేరకు వైద్యం అందిస్తామని,తక్షణం తిరుపతి వైద్యశాలకు పంపించమని సదరు వైద్యులు సూచించారు.మంత్రి అంబటి చొరవ, సాయంతో నూరుల్లాకు వైద్యం అందనుండటంతో ఆ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఆపరేషన్ జరిగితే కొంతైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నారు. తన పని తాను చేసుకునే స్థాయికి వస్తే చాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు.

# టీడీపీ హయాంలోని అంగన్వాడీలకు మేలు బ్రహ్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్

అంగన్వాడీల వేతనాలను రూ. 4 వేల నుండి రూ7,500కు ఒక మారు. రూ.10,600కు మరొక మారు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి స్పష్టం చేశారు. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 24వ రోజుకి చేరింది. అంగన్వాడీల నిరవధిక సమ్మే సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గురువారం బ్రహ్మారెడ్డి పార్టీ, జనసేన నాయకుల బృందంతో కలిసి సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో అంగన్ వాడీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులుగా ఉండేవారని గుర్తు చేశారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో మీకు ప్రభుత్వ పథకాలు వర్తింపు లేదని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ మేనిఫేస్టోలో అంగన్వాడీల సమస్యలను చేర్చుతున్నట్లు చంద్రబాబునాయుడు ప్రకటించినట్లు శిబిరంలో పాల్గొన్న అంగన్వాడీలకు బ్రహ్మారెడ్డి వివరించారు. అన్ని సమస్యల పరిష్కారానికి రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడిని గెలిపించే దుకు అంగన్వాడీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. బ్రహ్మారెడ్డి వెంట తెలుగుదేశం, జనసేన నాయకులు పంగులూరి ఆంజయ్య, దుర్గారావు, నేరేటి వీరస్వామి, వజ్రం నాయక్, బాబు ఖాన్ పఠాన్, మాచర్ల వాసు, గుండాల శ్రీనివాసరావు, పులిహరి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పాస్టర్లు అందరికీ గౌరవేతనం మంజూరు చేయాలి



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్

పల్నాడు జిల్లాలోని పాస్టర్లు అందరికీ గౌరవ వేతనం మంజూరు చేయాలని పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ గంజికుంట జయప్రకాష్ ప్రభుత్వానికి వినతి పత్రాన్ని అందజేసినట్లు గురువారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం అమలు చేస్తుంది. దీనిలో భాగంగా పాస్టర్ కి ప్రతినెలారు 5000 గౌరవ వేతనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్నారు. అయితే పల్నాడు జిల్లాలో సుమారు 3000 మందికి పైగా పాస్టర్లు ఉన్నారని, వారందరికీ గౌరవ వేతనం అందించాలని కోరుతూ తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్పు, పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డిని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో పాస్టర్ లందరికీ గౌరవ వేతనం మంజూరు చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అప్పిరెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు రెవ:కాల్వ యేసుపాదం ,రెవ:గ్రంధి షాలేం రాజు ,రెవ:అమృతపూడి పాపారావు,జనరల్ సెక్రటరీ రెవ:జి.ప్రకాష్ ,సెక్రటరీ రెవ: చెదలవాడ భాస్కరరావు ,ట్రెజరర్ రెవ:ఆకుల సువర్ణరాజు, జాయింట్ సెక్రటరీ పాస్టర్ మాగులూరి యెహోషువ, జాయింట్ ట్రెజరర్ పాస్టర్ రసమెట్టి ఏసుబాబు ,గౌరవ సలహాదారులు పాస్టర్ ముంద్ర సైమన్ ,పాస్టర్ పల్నూరి జోషప్ ,పాస్టర్ వర్ల రాంబాబు పాస్టర్ ,ఆలేటి జోసఫ్ కుమార్ పాస్టర్: పందిటి సీమోను, పాస్టర్: సి . వి.ఏ.రత్నం ,పాస్టర్:దుగ్గి రాంబాబు ,పాస్టర్ పాలిమెట్ల ప్రదీప్ కుమార్ ,పాస్టర్: మేడూరి శ్రీకాంత్ ,పాస్టర్: నెదనవు యేషియా , పాస్టర్: పొలెన్ను తదితరులు పాల్గొన్నారు.

# రాంనాట్ రామచంద్రరావు మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన డాక్టర్ కోడెల శివరాం



సత్తెనపల్లి మేజర్ న్యూస్:

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, పట్టణ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాంనాట్ రామచంద్రరావు హార్ట్ ఎటాక్ తో అకాల మరణం చెందారు, కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ గారు, రామచంద్రరావు గారి పార్ధవ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, రామచంద్రరావు గారు 1982 నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని, కోడెల శివప్రసాదరావు గారి హయాంలో కోటప్పకొండ కమిటీ డైరెక్టర్ గా చేశారని, రామచంద్రరావు గారి మరణం తెలుగుదేశం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని డాక్టర్ కోడెల శివరాం పేర్కొంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, కోడెల శివరాం గారితో పార్టీ నాయకులు, సయ్యద్ పెద కరిముల్లా, నలబోతు పాపారావు, షేక్ మస్తాన్ వలి, గుర్రం వెంకటేశ్వరరావు, బాదరబోయిన వెంకట్రావు, పోతుగంటి నరసింహారావు, కొల్లు రామ మల్లేశ్వరరావు, నలజాల కృష్ణ ప్రసాద్, కాకుమాను సైదయ్య, గద్దె రాఘవ, గాలి ఆంజనేయులు, కోటి తదితరులు ఉన్నారు.

## సొంత సామాజిక వర్గాన్ని మార్చే దమ్ముందా నీకు జగన్ రెడ్డి

### కొమ్మాలపాటి శ్రీధర్



పెదకూరపాడు మేజర్‌న్యూస్

పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం నియోజకవర్గ అని మండలాల తెదేపా నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నా ఎస్సీ, నా బిసి అని ఊరికే ఊక దంపుడు ఉపన్యాసం ఇవ్వడం తప్ప, ఎస్సీ బీసీలకు తాను ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నిటిని నాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడేసి రాజకీయం పబ్బం గడుపుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని మరల అధికారంలోకి రానివ్వకూడదని, ముక్తకంఠంతో సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ గళం వినిపిస్తుంటే, దానిని కప్పి పుచ్చి ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను మీపై ప్రజా వ్యతిరేకత ఉందని మిమ్మల్ని మార్చుతున్నానని వారిని బలి పశువులను చేస్తున్నారన్నారు. ఇదేనా నా ఎస్సీ నా బీసీలు అంటూ మీరు వలకపోస్తున్న ప్రేమ, మీ సామాజిక వర్గానికి చెందిన ఒకరినైన మార్చగలిగావా అని నిలదీశారు. అందుకే ఎస్సీ బీసీ సామాజిక వర్గాల వారు జగన్మోహన్ రెడ్డి వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థం చేసుకోవాలన్నారు. తన రాజకీయ అవసరాల కోసం ఎంతవరకైనా దిగజారుతారని అన్నారు. ఉదాహరణకు ఒక బీసీ సోదరుడు చంద్రయ్య, ఒక ఎస్సీ సోదరుడు కిరణ్ అదేవిధంగా మాస్క్ అడిగిన ఒక డాక్టర్ ఏ విధంగా తనువు చాలించారో అర్థం చేసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్, షరీఫ్ ,రవి , వెంకట్రావు తదితర నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శిరిగిరిపాడు ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థునీలకు గోల్డ్‌మెడల్స్



వెల్దుర్తి, మేజర్‌న్యూస్

వెల్దుర్తిమండలం శిరిగిరిపాడుపాడు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు పలు పోటీలలో గోల్డ్ మెడల్స్ తో పాటు సిల్వర్ మెడల్స్ దక్కించుకున్నారు. గత నెలలో మండల స్థాయి జిల్లా స్థాయిలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి కడపలో జరిగిన సైన్స్ ఫెయిర్ రాష్ట్రస్థాయి పోటీలకు పంపించారు. ఈ పోటీలలో శిరిగిరిపాడు గిరిజన పాఠశాలకు చెందిన కే.మమత గెలుపొందింది. అదేవిధంగా ఈ పాఠశాల విద్యార్థులు వరుసగా జిల్లా స్థాయిలో కౌశిల్, చెకుముకి,టాలెంట్ టెస్టులలో ప్రతిభ కనబరిచారు. ఇటీవల పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావు పేటలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బాలోత్సవంలో సీనియర్ స్కిట్ కేటగిరిలో గోల్డ్ మెడల్,పాటలు పోటీలో సిల్వర్ మెడల్, నేషనల్ సైన్స్ డ్రామా పోటీలో ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. అంతేకాక 11రకాల పోటీలలో పాల్గొన్న 50మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విద్యార్థులను వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినిలను, శిక్షణ ఇచ్చిన ఎం సుజాత, ప్రధానోపాధ్యాయురాలు పి.పద్మ, వార్డెన్ యాకసిరి పోతురాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను జిల్లాకలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిని ఎల్ వరలక్ష్మి, డిఈఓ శామ్యూల్, డిప్యూటీ డిఈఓ వేణుగోపాల్, పల్నాడు జిల్లా సైన్సు ఆఫీసర్ మధు కుమార్, వెల్దుర్తి మండల ఎంఈఓ కాంతారావు, గ్రామ ప్రజలు అభినందించారు.

# అర్హులందరికీ పెన్షన్లు:మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: కుల, మత వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలు, వివక్ష, అశ్రిత పక్షపాతానికి తావులేకుండా అర్హులందరికీ సంతృప్త స్థాయిలో పింఛన్లు మంజూరుచేస్తున్న ప్రభుత్వం మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని జగనన్న ప్రభుత్వం అని నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలో గురువారం మూడు వేల రూపాయలకు పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో రాజేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పింఛన్ల మంజూరులో లంచాలు, వివక్ష, వీలైనంతమందికి లబ్ధి ఎలా ఎగ్గొట్టాలా అనే కుతంత్రాలు, గ్రామానికి ఇంతమందికే లబ్ధి అనే కోటాలు, కోతలు చేసేవారనే విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. ఎవరైనా చనిపోతేనే కొత్తవారికి అవకాశం వచ్చేదని.. తమ వర్గం, తమ పార్టీ, తమ వారికే పెన్షన్లు ఇచ్చే ధోరణి ఉండేదన్నారు. జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తేనే వృద్ధులు, వికలాంగులు, అన్న కనికరం కూడా లేకుండా వారికిచ్చే పెన్షన్లలో వాటా కొట్టేసేలా గత పాలన ఉండేదని వివరించారు. పెన్షన్ల మంజూరుకోసం మధ్య దళారీలు, పైరవీకారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా... నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు ప్రదర్శించి మరీ, సోషల్ ఆడిట్ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులు ఎంపిక చేస్తున్నామన్నారు. అర్జీ పెట్టుకున్న 21రోజుల్లో అర్హులకు పెన్షన్ కార్డుల మంజూరు చేస్తున్నామని ఈ ప్రభుత్వంలో అవ్వాతాతలు, అన్నదమ్ములు, అక్క చెల్లెమ్మలకు చేదోడు వాదోడుగా వాలంటీర్, సచివాలయ సిబ్బంది సేవలు అందిస్తున్నారన్నారు. చిలకలూరిపేట పట్టణంలో 11,424 మందికి 3.45 కోట్లు ప్రతి నెలా పింఛన్లకు ప్రభుత్వం పంపిణీ చేస్తుండగా చిలకలూరిపేట మండలంలో 8,568 మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. అందులో పట్టణంలో 150 మందికి కొత్త పెన్షన్లు మంజూరయ్యాయి. మునిసిపల్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, చిలకలూరిపేట ఎంపీడీవో, మునిసిపల్ అధికారులు, చిలకలూరిపేట ఎంపీపీ దేవినేని శంకరరావు, జడ్పిటిసి కోడె సుధారాణి, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా వేములయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, పట్టణ మాజీ అధ్యక్షులు ఏవీఎం సుభాని, కౌన్సిలర్లు చెమిటిగంటి పార్వతిదేవి, విల్సన్, మస్తాన్ లి, నసీమా బేగం, యడ్ల ఇంధిర, రమణీబాయి, 8వ వార్డు ఇన్ ఛార్జి తాళ్ల అంజిరెడ్డి, 38వ వార్డు ఇన్ ఛార్జి యాదాల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో వైకాపా ఇన్‌చార్జి అరాచకాలు: మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్ న్యూస్.

అడ్డదారుల్లో అధికార దర్పం ప్రదర్శిస్తున్న వైకాపా నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల అరాచకాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ ఎలాంటి విపరీత పరిణామాలు చూడలేని, అధికారులు ప్రొటోకాల్, నిబంధనలు పక్కనపెట్టి వైకాపా సమన్వయకర్తల పాలేరుల్లా మారారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొద్ది రోజులుగా అనేక నియోజకవర్గాల్లో వైకాపా సమన్వయ కర్తల కేంద్రంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన నిప్పులు చెరిగారు. వాళ్ల ఏ హోదా, ఏ అధికారంతో ప్రభుత్వ కార్యాలయాల్లో సమీక్షలు నిర్వహిస్తున్నారు? కీలక సమావేశాలకెలా హాజరవుతున్నారు? అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభాలు, చివరకు సంక్షేమ పథకాల పంపిణీలోనూ వైకాపా సమన్వయకర్తల హవానే కనిపిస్తుండడానికి సమాధానం ఎవరని ప్రశ్నించారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ఒక దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసింది కాక, నేనే చంపాను అని చెప్పిన వ్యక్తికి పూల బొకేలు ఇచ్చి, వంగివంగి సెల్యూట్‌లు కొట్టడానికి పోలీసులకు సిగ్గుండాలన్నారు. అలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి సభల్లో ముందు వరసల్లో కూర్చోబెట్టి ఏ సందేశం ఇస్తున్నారో చెప్పాలన్నారు. జిల్లాల్లో కలెక్టరేట్లు, మున్సిపల్ కార్యాలయాలు ఇలా ఎక్కడ చూసినా వైకాపా సమన్వయకర్తల రాజ్యమే కనిపిస్తోందని ధ్వజమెత్తారు ప్రత్తిపాటి. వైకాపా నేతల తీరులో రాజకీయ ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తోన్నా అధికారులు మరీ ఇంతగా ఎందుకు సాగిలపడి వారికి వత్తాసు పలుకుతున్నారని నిలదీశారు. ప్రొటోకాల్ లేని వ్యక్తుల్ని అధికారిక సమావేశాలకు అనుమతించకూడదు, ఎన్నికల తరుణంలో అలాంటి వారిని మరింత దూరం పెట్టాలి, అలాంటిది నిబంధనలకు పాతరేసి వైకాపా సమన్వయకర్తలే ప్రభుత్వం అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు దారుణం అన్నారు ప్రత్తిపాటి. వైకాపా సమన్వయకర్తలతో నేరుగా ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తుంటే అక్కడి అధికార పార్టీ సిట్టింగ్‌లే నోరు వెళ్లబెట్టాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు. కలెక్టర్లు కూడా వైకాపా నేతల ముందు చేతులు కట్టుకుని కూర్చునే దుస్థితిని నేను ఎక్కడా చూడలేదన్నారు ప్రత్తిపాటి.

వైకాపా సమన్వయకర్తలకు సలామ్ చేసే మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ వ్యవస్థ ఉన్నప్పుడు ఎన్నికలు ఏ విధంగా నిష్పక్షపాతంగా జరుగుతాయని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్తున్నామని వెల్లడించారు. సివిల్ కండక్ట్ కోడ్ కిందకు వస్తుంది కాబట్టి సీఎస్, డీజీపీకి ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఈ వారం రోజుల్లో జరిగిన పరిణామాలపై ఏం చర్యలు తీసుకుంటారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ఇన్‌ఛార్జ్లు అంతా శంకరగిరి మాన్యాలు పట్టిపోవడం ఖాయమని, తర్వాత అధికారుల పరిస్థితేంటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు. గత 10 రోజుల నుంచి అంగన్‌వాడీలు ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయమనే అంగన్‌వాడీలు అడుగుతున్నారని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అలవికాని హామీలు ఎందుకిచ్చారని ప్రశ్నించారు.

# సిడిపివో కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీ మహిళలు..!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. ముందుగా దీక్షా శిబిరాన్ని సిఐటీయు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ ప్రారంభించారు. మహేష్ మాట్లాడుతూ నాడు పెద్దమ్మ, అక్కమ్మ,చెల్లెమ్మ అని ఆత్మీయంగా శంభోదించన జగన్, నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అప్యాయత, అనురాగాలు నేడు ఏమయ్యాయని ప్రశ్నించారు. కనీసం మానవత్వం మరచి కఠినంగా వ్యవహరించటం మహిళలపై ముఖ్యమంత్రికి ఉన్న గౌరవానికి నిదర్శనం అంటూ విమర్శలు చేశారు. అనంతరం మహిళలు సిడిపిఓ కార్యాలయం వద్ద బైటయించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సుజాత , అహల్య సెక్టార్ లీడర్లు ధనలక్ష్మి, దుర్గా, భవాని, జ్యోతి, చాముండేశ్వరి పాల్గొన్నారు.



**బిక్షాటన చేస్తున్న మున్సిపల్ కార్మికులు...**

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం 9వ రోజుకు చేరుకుంది . ఈ సందర్భంగా కార్మికులు వినుత్నంగా పట్టణంలో బిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి జడ రాజకుమార్, చంద్రకళ, పెదవెంకయ్యలతో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటాం -జూలకంటి బ్రహ్మారెడ్డి



మాచర్ల, మేజర్ న్యూస్

పారిశుద్ధ్య కార్మికులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి స్పష్టం చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం సమీపంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాలను జూలకంటి బ్రహ్మారెడ్డి, జనసేన పార్టీ నాయకులతో కలిసి సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్ళస్థలాలు కేటాయించి, ఇళ్ళ నిర్మాణం కూడ చేస్తామన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇప్పించే క్రమంలో ప్రభుత్వం వైఫల్యం చెందినట్లు తెలిపారు. బ్రహ్మారెడ్డి వెంట తెలుగుదేశం, జనసేన నాయకులు వంగులూరి అంజయ్య, కొమెరా దుర్గారావు, వజ్రం నాయక్, నేరేటి వీరస్వామి, పఠాన్ బాబుఖాన్, మాచర్ల వాసు, గుండాల శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూస రామాంజనేయులు, నక్షత్రపు ప్రసాదు, మల్లయ్య, శ్రీనివాసరావు, సిపిఐ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో చేసిన పరిపాలనను ఆశీర్వదించండి

**పేదల పక్షపాత ప్రభుత్వమిది ◆ పలుదేవర్లపాడులో రూ.82.60 లక్షల తో శాశ్వత వనరులు**

**◆సచివాలయం, ఆర్బికే, వెల్ నెస్ కేంద్రాల ప్రారంభోత్సవంలో మంత్రి అంబటి**





సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్

ఒక్కసారి ఆలోచించండి మీ గ్రామములో మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే రూ. 15 వేలను ప్రోత్సాహంగా అందించిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా..?, పేదలందరికీ ఉన్నతమైన, నాణ్యమైన, ఆంగ్ల విద్యను అందించిన ప్రభుత్వం ఏదైనా ఉందా..?, ఇది పేదల పక్షపాత ప్రభుత్వమని చిత్తశుద్ధితో సుపరిపాలనను అందించామని మీరు నమ్మితే ఆశీర్వదించమని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు కోరారు. గురువారం ముప్పాళ్ళ మండలంలోని పలుదేవర్లపాడు గ్రామములో రూ 82. 60 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ వెల్ నెస్ కేంద్రాల శాశ్వత భవనాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ సిపి మండల కన్వీనర్ నక్క శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ గత ప్రభుత్వాల పరిపాలనకు జగనన్న ప్రభుత్వానికి బేరీజు వేసుకోవాలని కోరారు. రూ కోట్ల విలువైన భవనాలను, సంక్షేమ పథకాలను , అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని పలుదేవర్లపాడు ప్రజలు ఆలోచించి గత ఎన్నికల కంటే ఈసారి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఆకాంక్షించారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయాలని కోరుతున్న జగనన్నను ఓడించేందుకు పవను, చంద్రబాబు మరో రెండు, మూడు పార్టీలు కలిసి వస్తాయట. ఎంతమంది వచ్చినా ,ఎంతమందితో వచ్చిన మీ ఆశీర్వాదం ఉన్నంతకాలం జగన్ను ఓడించడం ఎవరివల్లా కాదన్నారు. ముందుగా శాశ్వత భవనాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమములో గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు నాయకులు ఉన్నారు.

## అలసిన బతుకులకు భరోసా వైఎస్ఆర్ పెన్షన్ కానుక



పెదకూరపాడు, మేజర్న్యూస్

జీవితంలో ఎన్నో కష్టాలు చూసి అలసిపోయిన బతుకులకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ పెన్షన్ కానుకతో భరోసా కల్పించారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పెదకూర పాడు మండలం 75 త్యాళ్లూరులో రూ. 3వేలకు పెంచిన పెన్షన్లను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పంపిణీ చేశారు గ్రామంలో గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు పెంచిన పెన్షన్లను స్వయంగా అందజేశారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ పెన్షన్ ను రూ. 3 వేలకు పెంచారన్నారు. పెరిగిన పెన్షన్ల వల్ల అవ్వాతాతలకు మంచి జరుగుతుందన్నారు. పెన్షన్ పెంపుతో లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్ అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నానన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగున్నరేళ్లలో అభివృద్ధి చేశామన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారన్న నమ్మకం తనకుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ



నూజెండ్ల, మేజర్ న్యూస్

స్థానిక మండలంలోని జడ్పీ హైస్కూల్ గురువారం జగనన్న విద్యా జ్యోతి పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి ఎం సి చైర్మన్ వంగూరు ప్రసాద్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పి ఎం సి చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలను వెచ్చి స్తున్నారని అన్నారు. విద్యార్థులు విద్యాజ్యోతి పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగన్ అన్న విద్యా జ్యోతి పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో హెచ్ఎం వి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆశీర్వచనాలు

మాచర్ల, మేజర్న్యూస్

రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ మాచర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మాచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో వేద బ్రాహ్మణుల చేత ఆశీర్వ చనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలన లోనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ శ్రీనివాసరావు రాగిడిప్రతాప్ బాబు ,షేక్ బాబు, వంగవీటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



### డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని వారాలుగా వరుస నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. ఆయప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ల పరంపర కొనసాగు తోంది. ఇప్పటికే గ్రూప్ 1, గ్రూప్ 2, పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి ప్రకటనలు వెలవరించిన ప్రభుత్వం తాజాగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 11 సబ్జెక్టుల్లో 240 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. సబ్జెక్టుల వారీగా పోస్టుల వివరాలు, విద్యార్హతలు, వేతనం, పరీక్ష విధానం తదితర వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ లో జనవరి 24 నుంచి అందుబాటులో ఉంటుంది.

ఈ పోస్టుల నియామకాలకు సంబంధించి అభ్యర్థులు ఆబ్జెక్టివ్ విధానంలో రెండు పేపర్లకు పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఇందులో పేపర్ 1కు జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ విభాగాల్లో 150 మార్కులకు డిగ్రీ స్థాయిలో పరీక్ష ఉంటుంది. పేపర్ 2 పరీక్షకు సంబంధిత సబ్జెక్టు పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయిలో 150ప్రశ్నలు 300 మార్కులకు ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. అంటే ప్రతి తప్పు సమాధానానికి మైనస్ మార్కులు ఉంటాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జనవరి 24వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.సబ్జెకుల్ల వారీగా పరీక్షల సిలబస్ అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 47, పాలిటెక్నిక్ కాలేజీల్లో 99లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. ఈ పోస్టులకు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది.

**జనవరి 1 నుంచి ఏపీపీఎస్సీ గ్రూప్-1 దరఖాస్తుల స్వీకరణ.**

ఏపీపీఎస్సీ గ్రూప్-1 నోటిఫికేషన్ (12/2023) నోటిఫికేషన్ ఆన్‌లైన్ దరఖాస్తులను జనవరి 1 నుంచి స్వీకరించనున్నట్లు ఏపీపీఎస్సీ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. డిసెంబరు 8న జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌లో




మొత్తం 81 పోస్టులను భర్తీ చేయ నున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు జనవరి 21 వరకు స్వీకరిస్తారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఉద్యోగాలు..**

ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ ఎన్వి రాన్ మెంటల్ ఇంజినీర్‌ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుద లైంది. ఈ పోస్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దేవదాయ శాఖలో ఒప్పంద ప్రాతిపదికన ఖాళీల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ శాఖలో ఒప్పంద ప్రాతిపదికన 70 ఏఈఈ, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 35 ఏఈఈ (సివిల్), 5 ఏఈఈ (ఎలక్ట్రికల్), 30 టెక్నికల్ అసిస్టెంట్ (సివిల్) పోస్టులున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హిందూ మతస్థులు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. 2024, జనవరి 5 దరఖాస్తులకు చివరితేది.

దరఖాస్తు విధానం: వెబ్‌సైట్‌లో సూచించిన దరఖాస్తు నమూనా పూర్తి చేసి, సంబంధిత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను ది కన్వీనర్, రిక్రూట్‌మెట్ సర్వీస్, పవర్ అండ్ ఎనర్జీ డివిజన్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, గచ్చిబౌలి, హైదరాబాద్ చిరునామాకు పంపించాలి.

**ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు దరఖాస్తు తేదీల వివరాలు**

- **ఏపీపీఎస్సీ గ్రూప్-1 (81పోస్టులు)** జనవరి 1 నుంచి జనవరి 21 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. మార్చి17న ప్రిలిమ్స్‌పరీక్ష జరుగుతుంది.
- **ఏపీపీఎస్సీ గ్రూప్-2 (897 పోస్టులు)**డిసెంబర్ 21 నుంచి జనవరి 10 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఫిబ్రవరి 25న ప్రిలిమ్స్ పరీక్ష జరుగుతుంది.
- **పాలిటెక్నిక్‌లెక్చరర్ పోస్టులు (99)** జనవరి 29 నుంచి ఫిబ్రవరి 18 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.
- **డీఈవో పోస్టులు (38)** జనవరి 1 నుంచి జనవరి 29 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్ 13న ప్రిలిమ్స్ పరీక్ష జరుగుతుంది.
- **ఏఈఈ-ఇంజినీర్ పోస్టులు (21)** జనవరి 30 నుంచి ఫిబ్రవరి 19 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.
- **జూనియర్ లెక్చరర్ పోస్టులు (47)** జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.
- **డిగ్రీ లెక్చరర్ లెక్చరర్ పోస్టులు (240)** జనవరి 24 నుంచి ఫిబ్రవరి 13 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.

ఇతర వివరాలు psc.ap.gov.in/వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

## వృద్ధాప్య పెన్షన్లు అందజేసిన ఎంపీపీ



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, చేతి వృత్తిదారులకు ఇస్తున్న రూ.2,750 పింఛన్‌ను ఈ నెల నుంచి రూ.3వేలకు పెంచింది. ఈ నెల ఎనిమిదో తేదీ వరకు అన్ని మండల, మున్సిపాలిటీ కేంద్రాల్లో పింఛన్ పెంపు మహోత్సవాలు పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ మూడేల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జనవరి నెలకు సంబంధించి పిడుగురాళ్ల పట్టణంలో 6,724 మండలంలో 109 మొత్తం 6,833 మంది పింఛన్‌దారులకు పేమెంటు విడుదల కావలసి ఉంది. పేమెంట్ రావటం జాప్యం వల్ల కొద్దిమందికే ఈరోజు పంచామన్నారు. వైయస్సార్ పెన్షన్ కానుక రూ.3000 రూపాయలు చేసిన సందర్భంగా గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ పింఛన్ పంచే కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేసిన ఎంపీపీ మూడేల వెంకటేశ్వర రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీలావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు తుమ్మలచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ పింఛన్ కానుక కార్యక్రమంలో పాల్గొని పింఛన్ దారులకు పింఛన్ పంపిణీ చేసినా మన్నారు.

## వైఎస్ షర్మిల రాకను స్వాగతిస్తున్నాం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లెంశెట్టి లక్ష్మణరావు



పిడుగురాళ్ళ టౌన్, మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని తన తండ్రి, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కలలు కన్నారని, ఆ కలను సాకారం చేసే విధంగా పని చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల రాకను తాము స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లెంశెట్టి లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఇప్పుడు ఆయన తనయ వైఎస్ షర్మిల తండ్రి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామమని పేర్కొన్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీ కూడా ఏపీలో మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని అన్నారు.

# పండగలా పెన్షన్ల పంపిణీ



నరసరావుపేట మేజర్‌న్యూస్:

దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా 66 లక్షల 34 వేల మందికి రూ. 3000 వేలు చొప్పున పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలోని నరసరావుపేట మండల కార్యాలయం ప్రాంగణంలో గురువారం వైస్సార్ పెన్షన్ కానుక కింద పెంచిన రూ.3000 వేల పింఛను పంపిణీ వారోత్సవాల సభకు జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో పేదలు, వృద్ధులు, వితంతువుల కష్టాలను నేరుగా చూసిన జగన్ పింఛనును రూ. 3000లకు వరకు పెంచుతానని ఇచ్చిన హామీని 2024 నూతన సంవత్సర కానుకగా అందచేశారని వెల్లడించారు. నాడు పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు 3000 వేలకు పెంచి మాట తప్పని, మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచారన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవు తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులపై అమిత ప్రేమ చూపుతున్న జగన్ గొప్ప మానవతా వాదిగా ఆయన కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేని ఎల్లో మీడియా నిత్యం ప్రభుత్వం మీద పడి ఏడుస్తోందన్నారు. ప్రతి పక్షాలు నిత్యం జగన్మోహన్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేస్తూ ప్రతిదీ రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డికి మనమందరం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పెంచిన 3000 వేలు పింఛను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఎంపీడీవో సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల కన్వీనర్, సర్పంచ్లు, ఎంపిటీసీలు, వివిధ గ్రామ పెద్దలు, అభిమానులు, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల అవగాహన



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :

జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి ఈరోజు పిడుగురాళ్ల ప్రాంతీయ పశు వైద్యశాల యందు డాక్టర్ బి వెంకటేశ్వర్లు నాయక్ సహాయ సంచాలకులు వారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ బి వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులు అధిక జ్వరంతో బాధపడటం, నోటి వెంట, ముక్కుల వెంట సొంగ కారుతూ ఆహారము, నీరు తీసుకోకుండా నీరసంగా ఉండటం,కాలి గిట్టల మధ్య పుండ్లు, నోట్లో పుండ్లు వచ్చి పశువు బాగా ఇబ్బంది పడటం, పాలిచ్చే పశువులు పాలు తగ్గటం, చూడు పశువులు ఈసుకుపోవటం, కొన్ని గేదెలు చనిపోవడం కూడా ఈ వ్యాధి సోకిన పశువులలో జరుగుతాయి. కావున రైతులందరూ గాలికుంటు వ్యాధి రాకుండా తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని పశు నష్టము, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణపల్లి పశువైద్యాధికారి డాక్టర్" వి శ్రీనివాసరెడ్డి, తుమ్మల చెరువు పశువైద్యాధికారి డాక్టర్" డి వెంకటేశ్వర్లు, పశుగణ సహాయకులు మన్నవ సాగర్ బాబు, పులిమెల అన్నారావు, రాచగిరి వెంకట్రామయ్య, పిడుగురాళ్ల, కారంపూడి మండలాల్లో రైతు భరోసా కేంద్రాల్లో పనిచేయుచున్న పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

## అలుపెరగని అంగన్వాడీల సమ్మె



వినుకొండ మేజర్ న్యూస్:పట్టణం లోని సురేష్ మహల్ రోడ్ లో అంగనవాడి సమ్మె 24 రోజు కొనసాగుతుంది ఈరోజు మునిసిపల్ వర్కర్స్ సమ్మె శిబిరం వద్దకు వచ్చింది తమ మద్దతు తెలిపారు.అంగన్వాడీ కార్యకర్తలు ఇన్ని సంవత్సరాలుగా చిన్నపిల్లలకు గర్భిణీ బాలింతలకు ఇంత సేవ చేస్తున్న వీరికి 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలి అని తెలియజేశారు తర్వాత ఐఏఎస్ కోచింగ్ డైరెక్టర్ పారా లక్ష్మయ్య శిబిరం వద్దకు వచ్చి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వక పోవడం దుర్మార్గమన్నారు. గురువారం కళ్ళు ఉండి చెవులు ఉండి నోరు ఉండి ఈ ప్రభుత్వం అంగన్వాడీలకు ఏమి సమాధానం చెబుతుంది అని ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు హనుమంత రెడ్డి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సిఐటియు జిల్లా అంగనవాడి కోశాధికారి లక్ష్మీ ప్రసన్న శారమ్మ పి ఉమా శంకరి ప్రసూనాంబ కృష్ణకుమారి నిర్మల శ్రీదేవి జి పద్మ సుజాత షహనాజ్ మొదలైన వారి పాల్గొని నిరసనని తెలిపారు.

## రెండు రోజులుగా కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



వినుకొండ మేజర్ న్యూస్:

గత రెండు రోజులుగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా వినుకొండలో ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలియజేసి కార్మికులకు అండగా ఉంటామని తెలియజేశారు. రెండో రోజైన గురువారం వినుకొండ మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుండి శివయ్య స్తూపం పల్నాడు రోడ్డు, లాయర్ స్ట్రీట్, నరసరావుపేట రోడ్డు మీదగా పలు వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గత 24 రోజులుగా అంగన్వాడీ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షకు మద్ద తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ మారుతి వరప్రసాద్, బూదాల శ్రీనివాసరావు, బూదాల చిన్న, రాయబారం వందనం, సంపెంగుల అబ్రహాం రాజు, పచ్చి గొర్ల ఏసు, రాచపూడి ఏసు పదం, మేడ శ్రీను, సాయి, గురువమ్మ నాగరాణి దేవమ్మ రాహేలమ్మ, జాను పాల్గొన్నారు.

## గ్రీన్ బకెట్ బిర్యానీ నూతన ప్రారంభం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

మాచర్ల పట్టణం కళామందిర్ సినిమాహాల్ ఎదురుగా గ్రీన్ బకెట్ బిర్యానీ సేల్స్ పాయింట్‌ను నూతనంగా ఏర్పాటుచేసి గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రీన్ బకెట్ బిర్యానీ పాయింట్‌ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్ తురక కిషోర్, కౌన్సిలర్ మస్తాన్, పార్టీ నాయకులు జలీల్ గ్రీన్ బకెట్ పాయింట్ నిర్వాహకులు మురళి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్:

మండలంలోని వీరాపురం గ్రామంలో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు కే.వి.నాగిరెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ప్రారంభించిన మల్లెల

చిలకలూరిపేట మేజర్‌న్యూస్:

పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజక వర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని కేబీ రోడ్డులో సుభాని నగర్ వద్ద జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్ ను గురువారం మల్లెల రాజేష్ నాయుడు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. పార్టీ నాయకులుతో కలిసి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లా డుతూ జగనన్న ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతోందని...



ముఖ్యమంత్రి జగన్ గారి స్ఫూర్తితో పేదల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆకలితో ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్యాంటీన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నార్తులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగళ రాయుడు, పట్టణ మాజీ అధ్యక్షులు ఏవీఎం సుభాని, నాగూర్ వలి, సాపా సైదా వలి, ఆర్మే బాజి, పఠాన్ సుభాని యూత్ ప్రెసిడెంట్, అమానుల్లా, నాసర్‌వలి, రామిశెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు పారిశుద్ధ్యపై స్పెషల్ డ్రైవ్



నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని మూడవ రోజు పారిశుద్ధ్య మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పట్టణంలో క్రిస్టియన్ పాలెం, శివ సంజీవ కాలనీ, డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం గుంటూరు రోడ్డు నుండి చిలకలూరిపేట హైవే వద్ద డంపింగ్ యార్డ్‌లో గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు కొంతమంది కావాలని డంపింగ్ యార్డ్ నిప్పంటించడంతో పట్టణంలో పొగ తీవ్రత ఎక్కువ ఉండటంతో రెండు రోజుల నుంచి నిరంతరం ఫైర్ డిపార్ట్మెంట్, మున్సిపల్ వారు కలిసి మంటలు అదుపులోకి తెచ్చే వరకు ఫైర్ ఇంజన్, వాటర్ ట్యాంకుల ద్వారా పగలు రాత్రి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈపొగ ద్వారా ప్రయాణికులకు ఆటంకం కలగకుండా పోలీసు వారు తగిన చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంఈ, డిఈ, ఏఈలు సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి వ్రతం అఖండ జ్యోతి ప్రజ్వలన



వినుకొండ మేజర్‌న్యూస్

మండలం లోని విట్టంరాజుపల్లి సాయి బృందావనం చిన్న షిరిడి సాయిబాబా దేవస్థానంలో సామూహిక అనగా దేవి వ్రతం అఖండజ్యోతి ప్రథత పూజ శ్రీ హిమాలయ గురూజీ దివ్య ఆశీస్సులతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళా దంపతులు, భక్తులతో కలిసి హిమాలయ గురూజీ అనగా దేవికి వ్రతం పూజలు యొక్క విశిష్టతలు వివరించారు. అనగా దేవి వ్రతము అత్యంత మహిమాన్విమైనదని, ఈ వ్రతం భక్తిశ్రద్ధలతో ఆచరించిన, వారికి విద్య ,ఉద్యోగ, వివాహం సంతానం, ఆరోగ్య, వ్యాపార అభివృద్ధి సమస్త కోరికలు నెరవేరుతయాని హిమాల గురూజీ భక్తులకు బోధించారు. భక్తులు గురూజీ ఆశీస్సులు తీసుకున్నా అనంతరం ఏర్పాటుచేసిన ప్రసాదాలు, అన్నధన స్వీకరించారు. కార్యక్రమానికి పెండ్యాల పుల్లారావు పెండ్యాల కాశి కోటేశ్వరరావు పెండ్యాల సురేష్ తదితరులు పాల్గొని అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## స్టడీ మెటీరియల్ అందజేత



నూజెండ్ల మేజర్‌న్యూస్:

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలంలోని సీతారామపురం శ్రీ వెంకటేశ్వర స్వామి కమిటీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా జ్యోతి స్టడీమెటీరియల్ ను ప్రధానోపాధ్యాయులు రామేశ్వరరావుశర్మ పంపిణీ చేశారు. ఈసందర్భంగా కామేశ్వర రావుశర్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోని మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ మాస్టర్, భారతి రాణి,విజయ్, విశ్వనాథం,రమాదేవి, నాగూర్ బి,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మాటయిస్తే... నెరవేర్చుతాడంతే..

**ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న జగనన్న - జన్మభూమి కమిటీల్లాగా అక్రమాలు లేవు**
**నేరుగా ఇంటి వద్దకే పారదర్శకంగా పింఛన్ పంపిణీ**
**రూ.3000ల వరకు పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి**

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్ :

కులాలు, పార్టీలను చూసి గత జన్మభూమి కమిటీల్లాగా పింఛన్ మంజూరులో అక్రమాలు, అన్యాయాలు చేయకుండా..., వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఒకటో తేదీనే పారదర్శకంగా ఇంటి వద్దనె పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఇచ్చిన మాట మేరకు రూ.3 వేలు జగనన్న అందిస్తున్నాడని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం ముప్పాళ్ల మండల కేంద్రంలో జరిగిన పెంచిన, నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మారూరి పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ముప్పాళ్ళ మండలంలో 99నూతన పింఛన్ల మంజూరయ్యాయని ఈ నెలలో మొత్తం 6035 మందికి గాను రూ.1.86 కోట్లు మండలంలో పంపిణీ చేస్తున్నామన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా మొదటి రెండు మూడు రోజుల్లోనే 90 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సూర్యోదయం కంటే ముందే వృద్ధులు, వికలాంగులు ఇతర లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసి వారికి ఆర్థిక భరోసాన్ని



కల్పిస్తున్నామన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా గత నెలలో ముప్పాళ్ళ, నకరికల్లు ,రాజుపాలెం, సత్తెనపల్లి, మున్సిపాలిటీ పరిధిలో కలిపి మొత్తం 40137 పెన్షన్లకు గాను రూ. 11.94 కోట్లు కాగా కొత్తవి, పెరిగిన మొత్తముతో కలిపి 40,615మంది పించన్ లబ్ధిదారులకు గాను రూ.12.09కోట్లను ప్రభుత్వం వెచ్చించనుందన్నారు. అనంతరం పింఛన్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు ఉన్నారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఓటమి భయం

**వైసీపీని వీడే ఆలోచనలో 50మంది పైగా అభ్యర్థులు**

**విలేకర్ల సమావేశంలో జీ.వి**

నరసరావుపేట మేజర్ న్యూస్

2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్‌బై చెప్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న వ్యతరేకతను దృష్టిలో ఉంచుకుని, వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కాకా సందిగ్ధంలో ఉన్నారని, జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమేనని భావించి పార్టీ మారుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడిందని, దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైసీపీకి గుడ్‌బై చెప్పి ఇతర పార్టీలకు మారుతున్నారని జీవి ఆంజనేయులు స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వం ఒక అభివృద్ధి పని కూడా చేయకపోవడంతో వచ్చే ఎన్నికల్లో ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేమని, ప్రజలు మనకు ఓటు వేయరని భావించి వైసిపి ఎమ్మెల్యేలు,ఎంపీలు వైసీపీకి గుడ్‌బై చెప్తున్నారని అన్నారు. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుని, రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపేందుకు జగన్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ జగన్ రెడ్డిలో అధికారం కోల్పోతాము అనే భయం పట్టుకుందని, అందుకే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి మార్చుతున్నారని, అభ్యర్థులను మరో నియోజక వర్గానికి మార్చినంత మాత్రాన ప్రజలు మర్చిపోరని, సీఎం జగన్ రెడ్డిని మార్చేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారని అన్నా రు. వైసిపి ఎమ్మెల్యే అభ్య ర్థుల్లో ఓటమి భయం పట్టుకుందని, ఒక్క ఛాన్స్ అని ప్రజలు



నమ్మి ంచి మోసం చేసిన జగన్ రెడ్డి పై ప్రజల పూర్తిగా విశ్వాసం కోల్పోయారని అన్నారు. ఇప్పటి వరకు 38మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంత సీటు లో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని, వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే భయంతో వారంతా ఉన్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ప్రజలకు సేవ చేయడంలో విఫలం కావడం, వైసీపీ వారిని నిర్దాక్షిణ్యంగా దోపిడీ చేయడం వల్ల ఇలాంటి పరిస్థితి అనివార్యమైందని, ఇప్పటికే మరో 50మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని, ఆఅభ్యర్థుల మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఇందుకు కారణమని జీవి ఆంజనేయులు వివరించారు.

## అవ్వ,తాతలకు అండగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం: ఎమ్మెల్యే పిన్నెల్లి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:



రాష్ట్రంలో అవ్వ,తాతలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉందని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంతకుముందు ఇస్తున్న 2,750 కు అదనంగా రూ.250లు పెంచి 3000 రూపాయలను అందించే పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యధిక పెన్షన్స్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వివరించారు. అవ్వ,తాత, అక్కచెల్లెమ్మలకు ప్రతి నెల 1వ తేదిన వారి ఇళ్ళకు వెళ్ళి పెన్షన్స్ పంపిణి చేస్తున్న ఘనత కూడ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వానికి పెన్షన్ దారులు అండగా ఉండాలన్నారు.

కార్యక్రమంలో జడ్పిటిసి మల్లు స్వామి, ఎంపీపీ బూడిద మంగమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్రెడ్డి, పార్టీ నాయకులు బూడిద శ్రీనివాసరావు సైదులు, పోతిరెడ్డి కోటిరెడ్డి నాయకులు తాడి వెంకటేశ్వరరెడ్డి, బూడిద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దత్త క్షేత్రంలో అనఘాదేవి వ్రతం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని పురుషోత్తమ పట్నంలో ఉన్న దత్త క్షేత్రంలో గురువారం ప్రధాన అనఘాష్టమి వ్రతం జరిగింది. షిర్డీ సాయి మందిరం ప్రధానార్చకులు మురికిపూడి లక్ష్మినారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వ్రతంలో దాదాపు 350 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనఘాదేవి వ్రత మహత్యం వివరించారు. ఈ వ్రతం చేసిన వారికి, విన్న వారికి సకల శుభాలు కలుగుతాయన్నారు. ఈ వ్రత కార్యక్రమంలో దత్త క్షేత్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, భూషణం, ఆంజనేయులు తదితరులున్నారు.